# దేశీయ పరిశ్రమ

రచన:
శ్రీ కొడవటిగంటి
కుటుంబరావు

గిర్ధర్ భాయి దగ్గిర పాతిక లక్షలకంటె జాస్తి డబ్బు లేదు. ఎట్లా ఉంటుందీ? ముప్ఫై లక్షలు బర్మాలో యిరుక్కుపోయింది. ఆ విచారం పట్టలేక నాలుగు లక్షలు పెట్టి బొంబాయిలో మూడు అయిదారంతస్తుల మేడలు కొనేశాడు. కాని ఇప్పుడు గిర్ధర్ భాయికి కొంచెం తెలివొచ్చినట్టయింది. అందుచేత ఆ ఉన్న తృణమో కణమో పెట్టుబడి చెయ్యటానికి సిద్ధంగా ఉన్నాడు.

"ఏదన్నా వ్యాపారం చెప్పు, భాయ్. మా హిమ్మత్ భాయ్ రెండు నెల్లకిందటే అమెరికాకు మూడువేలటన్నుల కరక్కాయి ఎగుమతిచేసి కాలిమీద కాలేసు కూర్చున్నాడు. నేనే వొట్టి చవటనై పోయినాను!......పాతిక లక్షలు—వృధాగా బాంకులో మూలుగుతున్నై!..."

గిర్ధర్ భాయిని చూస్తే నాకు జాలేసింది. మనబోటి తెలీని వాళ్లం డబ్బేమిటో సుఖమనుకుంటాంగాని, వొట్టిది. మా వాడికి నిద్రాహారాలు లేవు. అన్నానికి కూర్చుంటే పాతిక లక్షలూ బాంకులోనించి మూలగటం వినపడుతుంది; నిద్రపోదామనుకుంటే వినిపిస్తుంది. వెధవది, మనిషి మూలుగే ఎంతో దుస్సహంగా ఉంటుందా, ఇక డబ్బు — అందులోనూ, పాతిక లక్షలు — మూలుగుతుంటే మతే పోతుంది. బర్మాలో దిగబడిపోయిన ముప్ఫై లక్షలు మా వాణ్ణి బాధించనేలేదు. ఉన్న డబ్బుతోటే చావు!

ఏం చేద్దామన్నా యుద్ధమైపోయింది. అంటే యుద్ధం చెడ్డదని కాదు; యుద్ధం మూలంగా ప్రతిదానికీ కంట్రోలూ, పర్మిట్లూ, ప్రయారిటీలూ, బుకింగులు లేకపోవటాలూ, వల్లకాదూ, వశిన కాదూ అయిపోమె.

మావాడు ఇప్పుడు అర్జంటుగా ఏదో ఓ పదార్థం ఏదో ఓ పరాయి దేశానికి ఎగుమతి చెయ్యాలి. ఏదైనా సరే, ఏదైనా సరే! పత్తి గింజలో, చింత పిక్కలో, సున్నపు రాళ్లో, బలపాలో, తుప్పు పట్టిన ఇనప చెత్తో—ఏదైనా సరే ఎక్కడ దొరుకుతుందో, ఎవరు కొంటారో, ఎంతకు దొరుకుతుందో, ఎంత క్కొంటారో కనుక్కుంటే తనొక లక్ష చేసుకుని, నాక్కూడా—వెధవది, డబ్బేగా! — ఓ వెయ్యి పారేస్తానంటాడు మా గిర్ధర్ భాయ్.

నాకు తిక్కెత్తు కొచ్చింది. చివరకి వాణ్ణి నాలుగు తిట్టి వాడికి దేశీయ ఆర్థిక పరిస్థితిమీద చిన్న ఉపన్యాసం ఇచ్చాను.

"ఎంతసేపటికీ వ్యాపారమో, వ్యాపారమో అని ఏడుస్తావు. నీ వ్యాపారమే మన దేశాన్ని ఈః స్థితికి తెచ్చింది. పాశ్చాత్యులు వ్యాపారం చేస్తున్నారంటే వాళ్లకి పరిశ్రమలున్నై. చిత్తం వచ్చిన ధరలకి వస్తువు లమ్ముకునేందుకు దిక్కుమాలిన బానిస దేశాలున్నై. నీ కేముంది? నువ్వు వ్యాపారం చేసినకొద్దీ దేశానికి కష్టమే. ముడి పదార్థాలన్నీ ఎగుమతిచేసి లాభం చేస్తావు. ఆ పదార్థాలే వాళ్లు వస్తువులు చేసి పంపిస్తే మళ్లీ దిగుమతిచేసి లాభం తీస్తావు. రెండందాలా దేశాన్ని దోస్తున్నావు. ఎందుకు నీ దిక్కుమాలిన వ్యాపారం. చాతయితే పరిశ్రమలు సాగించు. ముడి పదాగాలు పైకి పోనివ్వకు. వాటిని సంపదగా మార్చి పై వాళ్లు తీసుకునే లాభంకూడా నువే తీసుకో. ఆ పని చెయ్యగలిగితే నాతో మాట్లాడు" అన్నాను.

"నే కాదన్నానా? నా డబ్బంతా తీసుకుని నువ్వు ఏదన్నా పరిశ్రమ నడుపు", అన్నాడు గిర్ధర్ భాయ్.

"ఏం పరిశ్రమ నడపమన్నావ్ ?" అన్నాను.

"నీ యిష్టం! నేనేమీ కాదన్ను."



"మాయా మచ్చీంద్ర" లో
మచ్చీంద్రనాద్—శ్రీ గౌరీనాథశాస్త్రి

నేను మొదట్లో మావాడి మాట నమ్మలేక పోయినాను. కాని వాడు నన్ను రోజూ తినసాగాడు—పరిశ్రమ ఏమయిందని! వాడి పోరు పడలేక అమ్ముడు పొయ్యే ఫాక్టరీ లేమైనా ఉన్నయ్యా అని ఆరా తియ్యసాగాను.

ఉంది—ఓ దొమ్మర గూడెం మధ్య ఓ పెద్ద మనిషి ఓ చిన్న ఫాక్టరీ నడుపుతున్నాడు. ఓ కొలిమి ఉంది. అందులో ఇత్తడి కరిగించి కడ్డీలు పోతపోసి పక్కన ఓ చిన్న మోటారు సహాయంతో తీగ లాగుతున్నారు. జాగా గలీజుగా ఉంది. కొలిమిమీద రెండు సీనారేకులు కప్పి ఉన్నై. మిగతాదంతా బట్టబయలే. ఎక్కడ చూసినా బొగ్గులూ, బూడిదా, ఇసకా!

“ఇది మనకు బాగా లేదు. ఊరికే ఇచ్చినా దండగే నేమో!” అన్నాను.

“అట్లా అనకు. దీన్ని మనకి ముప్పైవేల కమ్మటానికి సిద్ధంగా ఉన్నాడు... నేనంతా లెక్కలు కట్టాను. నెలకు దీనిమీద వెయ్యి రూపాయలు నికరంగా లాభం వస్తుంది... ఇప్పు డిక్కడ కూలీలు లేరు. మనం మరో నలుగురు కూలీలని పెడితే వారానికి వెయ్యి హీనంగా వస్తుంది” అన్నాడు గిర్ధర్ భాయి.

“ఇప్పుడు ఫాక్టరీ కలవాడికి కూలీలు దొరకకనా అమ్ముతున్నాడు... ఈ వెధవ ఫాక్టరీకి ముప్పై వే లేమిటి? చాల్లే పద,” అన్నాను.

“ఇత్తడి తీగె, పౌను నాలుగు రూపాయ లమ్ముతున్నది నా మాట విను. యాభై వేలైనా పారెయ్యటానికి నే నున్నాగా? అన్నాడు గిర్ధర్ భాయ్.

మొత్తానికి మావాడికా ఫాక్టరీకొన్నదాకా తోచలేదు. కొన్నవాడు అంతటితో తృప్తిపడక పదిమంది కూలీలని పెట్టాడు, నెలకు రెండొందలిచ్చి ఓ మెటలర్జిస్టును తెచ్చాడు. నాక్కూడా ఓ మూడొందలని జీతం ఏర్పాటు చేసి అక్కడే కూచోన్నాడు. నేను చేసేది ఏమీ లేదు.

మా మెటలర్జిస్టుకూడా మాకు తగ్గవాడే. ఈ విధంగా ఇత్తడి తీగ తియ్యటం అన్నిటికన్నా తుచ్ఛమైన పని అనేవాడు.

మేహధ్వంసిని




శరీరము కృషించి మానవుని జీవచ్ఛవము జేయు ఫిరంగిపుండు, మేహవాయువు, మేహవ్రణము, మేహజ్వరము, చర్మవ్యాధులు, కీళ్ళ నొప్పులను ‘‘మేహధ్వంసిని’’ నివారించి, రక్తమును శుద్ధిపరచి, నరములకు శక్తినిచ్చును. సేవించుటకు రుచికరము. హెచ్చుగా పథ్యములేదు. ఇంజక్షనులు అవసరము లేకుండ గనోరియా మేహములకు అద్భుతముగా పనిచేయును.

పెద్ద సీసా 1-కి రు. 4-0-0. మీడియం రు. 2-6-0.

స్టాకిస్టులు కావలెను.

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,

చిక్ పేట్ — బెంగుళూరు సిటీ

అయితే మన కదికూడా సరిగా చాతకాకుండా ఉండేం, అనేవాణ్ణి.

బాగుందే? లాబొరేటరీ ఏది, పైరా మీటర్లేవి? ఎలెక్ట్రిక్ ఫర్నేసు లేవి, చిక్ కాస్టింగు పరికరాలేవి? అనేవాడు.

ఏమో అనేవాణ్ణి.

ఇంకేం అనేవాడు. తన కవకాశం ఇస్తే రాగి తెచ్చి దాన్ని పుటం పెడతానసేవాడు. నేను నిరుత్సాహపరిచేవాణ్ణి. చేస్తే రకరకాల కంచులు చెయ్యాలనేవాడు.

అవుననేవాణ్ణి.

కాని ఇత్తడి తీగమాత్రం కనిపించేది కాదు. బొత్తిగా కనిపించలేదని కాదు. మూడొందల పౌనుల తీగ తయారయింది— మొదటి ముప్ఫై రోజుల్లోనూ. అదన్నా అమ్మి డబ్బు కళ్లజూశామంటే మా గిర్ధర్ భాయ్,వొద్దు దాంతో పని ఉందన్నాడు.

నా కెందుకని ఊరుకున్నాను. నాకిక ఏ విచారమూ లేదు. ఎప్పుడో మావాడు వచ్చి నాఎదటబడి కంటతడి పెట్టక పోడు—ఇంత డబ్బూ వృధాగా పారబోశామే అని! అప్పుడు వాణ్ణి ఎట్లా సముదాయిద్దామా అనే సమస్య ఒకటే నన్ను బాధిస్తున్నది. కాని మావాడి ఉత్సాహమూ వాడు తీరని పనిమీద తిరిగే తిరుగుడూ చూస్తే ఇప్పట్లో జ్ఞానోదయమయే లక్షణాలు కనిపించలేదు.

నా నెలజీతం నాకు సక్రమంగానే ముట్టింది. నాకు తెలీకుండా కొంత తీగ అమ్మాడేమో అని అనుమానం కలిగింది గాని అదేమీ జరగలేదు. తీగ తీగలాగే ఉంది.

నా చేతిమీదిగానే మా మెటలర్జిస్టుకూ కూలీలకూ కూడా జీతాలు ముట్టినె.

నే నాశ్చర్యపడ్డానుగాని పైనేమీ అనలేదు.

ఇంతలో మా ఫ్యాక్టరీ చూడటానికి ఎవరెవరో గుజరాతీ సేటులు రాసాగారు. వాళ్లు మా తీగ చూస్తారేమో అని నాకు సిగ్గేసింది. కాని అనవసరంగా బాధపడ్డాను. మా గిర్ధర్ భాయి వాళ్ళకా తీగే చూపించాడు. కొలిమికూడా చూపించాడు. బొగ్గులూ, బూడిదా, ఇసకాకూడా చూపించాడు. ఆఖరికి గాండీ వాడల్లే మా మెటలర్జిస్టునూ కూలీలనీ చూపించాడు. సేటులు వాళ్ల భాషలో "బధూం సారూం ఛే... కయోం నథీ" అని ఏమిటో చెప్పుకున్నారు.

మావాడు వాళ్లతో వారానికి వెయ్యి రూపాయలు లాభం వస్తుందని చెబుతున్నట్టు అనుమానం వేసింది. వాడికింకా అదే భ్రమ ఉండటంచూసి ఆశ్చర్యంకూడా వేసింది.

అయితే చిత్రం ఏమిటంటే ఆ గుజరాతీలు మరో వారం రోజుల్లో మా ఫ్యాక్టరీని అరవైవేలకు కొన్నట్లు తెలిసింది.

"నిజమేనా ?" అన్నాను గిర్ధర్ భాయ్‌తో.

"పొరపాటు చేశాను. అమ్మకుండా ఉండాలిసింది. మనకి చాలా లాభం రాబోతుండగా అమ్మేశాం. వాళ్ళు లక్షలు గడిస్తారు...నిన్ను ఏదన్నా మంచి పరిశ్రమ చూడమంటే చూడకనే పోతివి!" అన్నాడు.

"ఆ ఫ్యాక్టరీ ఎందుకమ్మావ్ ? నీ బుద్ధికి కొనటం అమ్మటం తప్ప ఇంకోటి తట్టదేం ?" అన్నాను.

"ఆ వెధవ ఫ్యాక్టరీ మన కెందుకు? మనం పెద్దది పెడదాం. పాతిక లక్షలు మూలుగుతున్నై! చూడు మ." అన్నాడు.

"ఏం చూడమన్నావ్? మళ్లా అదీ అమ్ముతావ్ !"

"అమ్మితే నీకేం? మళ్లా ఇంకోటి కొంటే సరిగా?" అన్నాడు మా పారిశ్రామికుడు!




పరిశుభ్రమైన చలువలకు శ్రేష్ఠమైనది.

"స్టీమర్ బ్రాండ్ సబ్బు"

గుడ్డలకు క్షీణములేకుండా మురికిని పోగొట్టును.

ఆంధ్రదేశమంతటా యేజంట్లు లేనిచోట ఏజంట్లు కావాలి.